# రంగశాయిపేటలోని సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్ ను ఆకస్మిక తనిఖీ

**- కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ తూర్పు 25 మార్చి ప్రజాజ్యోతి :** వరంగల్ పట్టణంలోని రంగశాయి పేట యూపీ హెచ్ సి ప్రాంగణంలో గల కేంద్ర ఔషధ గిడ్డంగి (సెంట్రల్ డ్రగ్ వేర్ హౌస్) ను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఔషధాల స్టాక్ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనధికారికంగా విధులకు గైరుహాజరైన సూపర్వైజర్ నాగమణి ను, విధులు సక్రమంగా నిర్వహించని ప్యాకర్ చక్రపాణి లకు షో కాజ్ నోటీసులు జారీ చేయాలని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టిజిఎంఐడిసి ను కలెక్టర్ చారవాణి లో ఆదేశించారు. కలెక్టర్ వెంట వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, యూపీ హెచ్ సి. మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

బుధవారం 26,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8


# మామునూరు ఎయిర్‌పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్‌రోడ్డు పనులు వేగవంతం చేయాలి





**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ బ్యూరో, మార్చి 25 (ప్రజాజ్యోతి):**

మామునూరు ఎయిర్ పోర్టు , కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం మామునూరు ఎయిర్ పోర్టు , కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన పనులకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని కార్యాచరణ ప్రణాళిక పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ ఏనుమాముల, గీసుకొండ, ఖిలావరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులలో భూమి కోల్పోయిన రైతుల భూములను అవార్డింగ్ పాస్ అయి వారికి డబ్బులు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నాం అని ఆ పనులు పూర్తి చేసే ప్రక్రియలో ఆర్డీవో వరంగల్ ను ఆదేశించనైనది.

– వివరాలు 2లో..

# ఉపాధి హామీ పనులు పరిశీలించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



**రఘునాథపల్లి, మార్చి 25 (ప్రజాజ్యోతి) :**

జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లిస్వయంగా కూలీలతో కలిసి ఈ కూలీ పని చేశారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. 143 మంది ఈ కూలీ పనులు చేస్తున్నార న్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తు న్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను,

## పలుగు, పార పట్టి పని చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** ఆయన ఓ జిల్లా పాలనాధికారి. ప్రజలతో మమేకమవుతూ, ఎందరికో ఆదర్శంగా, నిర్వచనంగా నిలుస్తూ పలుగు, పార చేత పట్టి కూలీలతో కలిసి పని చేశారు. మంగళవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారులో జరుగుతోన్న ఉపాధి హామీ పథకం కింద ఆర్సీబీ రోడ్డు పనులను పరిశీలించారు. అక్కడ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్వయంగా కూలీలతో కలిసి కూలీ పని చేశారు. కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ, స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు. వారి పని వేళలు ఎప్పటివరకు..

– వివరాలు 2లో..

## పలుగు, పార పట్టి పని చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ 143 మంది కూలీ పనులు చేస్తున్నారన్నారని, ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని తెలిపారు. రోజుకు రెండు మీటర్ ల వెడల్పు, ఒక మీటరు లోతు కొలతలతో పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను పర్యవేక్షించి, అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం డీ హైడ్రేషన్ కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్



అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఆర్డీఏ వసంత, ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపీఎంలు, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రబీ సీజన్ పూర్తవుతున్నా 'రైతు భరోస' ఖాతాల్లో జమ చేయని ప్రభుత్వం

**– నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**



**మరిపెడ,మార్చి25(ప్రజాజ్యోతి) :** రబీ సీజన్ పూర్తవుతున్నప్పటికీ రైతు ఖాతాలో భరోసా డబ్బులు జమ చేయకపోవడం ప్రభుత్వ లోప భూయిష్ట విధానాలకు నిదర్శనం అనే సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి విమర్శించారు. మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సిపిఐ సమావేశంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విధానాలను వెలువరించకుండా అగమ్య గోచరమైన విధానాలతో మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతుందని రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు,ఎప్పటి వరకు ఇస్తారో స్పష్టమైనటువంటి విధానాన్ని వెలువరించకపోవడం, రెండు లక్షల రుణమాఫీ పై మంత్రులు ఒక్కొక్కసారి ఒక్కొక్క మాటతో రైతులను అయోమయంలో పడేయడం, మిరప రైతులు ధర లేక విలవిలలాడుతున్న పట్టించుకున్నటువంటి నాథుడే లేకపోవడం తో వ్యవసాయ రంగం పట్ల ఈ ప్రభుత్వానికి స్పష్టమైన విధానం లేకపోవడానికి నిదర్శనం అని అన్నారు. మాటలతో ప్రభుత్వ పాలన చేయాలని చూడడం కాకుండా ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడానికిప్రణాళికబద్ధమైనవిధానాలను అవలంబించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,అబ్దుల్ రషీద్,పోలేపాక వెంకన్న,మల్లెపాక యాకన్న తదితరులు పాల్గొన్నారు. 19

# మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి

**వరంగల్ బ్యూరో, మార్చి 25 (ప్రజాజ్యోతి):** మామునూరు ఎయిర్ పోర్టు , కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం మామునూరు ఎయిర్ పోర్టు , కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, గ్రీన్ ఫీల్డ్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన పనులకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని కార్యాచరణ ప్రణాళిక పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ ఏనుమాముల, గీసుకొండ, ఖిలావరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు పనులలో భూమి కోల్పోయిన రైతుల భూములను అవార్డింగ్ పాస్ అయి వారికి డబ్బులు చెల్లించుటకు సిద్ధంగా ఉన్నాం అని ఆ పనులు పూర్తి చేసే ప్రక్రియలో ఆర్డీవో వరంగల్ ను ఆదేశించనైనది. ఎయిర్ పోర్ట్ నిర్మాణం పనులలో ఖిల వరంగల్ లోని నక్కల పల్లి, గాడిపల్లి లలో సర్వే పూర్తి అయిందని పనులు పురగతి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాకతీయ మేఘ టెక్స్టైల్ పార్కు లో గ్రీన్ కవరేజీ ఏర్పాటు చేయాలని వారంలోగా 15000 మొక్కలు నాటి వాటికి జియో ట్యాగింగ్ ఏర్పాటు చేసి సర్వైవ్ అయ్యేలా చూడాలని జిఎం,ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. ఎంప్లాయిమెంట్ జెనరేట్ చేయుటకు జాబ్ మేళా నిర్వహించి గీసుకొండ సంగెం మరియు వరంగల్లులో 18నుండి 39 సంవత్సరాలు లో నిరుద్యోగులను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంప్లాయిమెంట్ అధికారిణి ఆదేశించారు. అలాగే కుటు శిక్షణ కేంద్రాలలో శిక్షణ ఇప్పించి నాణ్యత ప్రావీణ్యత కలిగిన వారిని ఎంపిక చేయాలని డి ఆర్ డి ఓ పిడీ నీ ఆదేశించడమైనది. నేషనల్ హైవే పనులలో నర్సంపేట లోని, గీసుకొండ, సంగెం, చింత నెక్కొండ లో ల్యాండ్ ఎక్విజేషన్ పనులకు అవార్డు పాస్ చేసేందుకు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు వరంగల్ సత్యపల్ రెడ్డి,నర్సంపేట ఉమారాణి, సంబంధిత తహసీల్దార్లు, నాగేశ్వరరావు, ఇక్బాల్, రాజ్ కుమార్, రియజుద్దీన్, వెంకట్ స్వామి ,ఆర్ అండ్ బి ఈ ఈ జితేందర్ రెడ్డి , ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ, నేషనల్ హైవే అధికారి, ఇండస్ట్రీ అధికారి రమేష్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లవ కుమార్**

**రఘునాథపల్లి, మార్చి 25 ( ప్రజాజ్యోతి) :** రఘునాథ పల్లి ఈనెల 27వ తారీకు జనగామ పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి రఘునాథపల్లి మండల కేంద్రంలో వెల్ది మోడల్ స్కూల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు పొదల లావకుమార్ పాల్గొని మాట్లాడుతూ జనగామ జిల్లా విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క అని అన్నారు జనగామ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమస్యల మీద అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం సైకిల్ యాత్ర జనగామ జిల్లా మొత్తం నిర్వహించి స్థానిక కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు నిర్వహించారు అదేవిధంగా సంక్షేమ హాస్టళ్ల కోసం కేజీబీవీ ల కోసం మోడల్ హాస్టల్ కోసం మెస్ కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఎన్నో పోరాటాలు నిర్వహించారు అని అన్నారు అదేవిధంగా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని స్థానిక జనగామ డిపో ముందు ధర్నాలు నిర్వహించారని అన్నారు విద్యార్థి సమస్యల మీద




ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని అన్నారు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్లో ఉన్న బకాయిలు విడుదల చేయాలని కలెక్టరేట్ ముందు ధర్నా మరియు రోడ్లమీద నిరసనలు వ్యక్తం చేయడం జరిగిందన్నారు అదేవిధంగా భవిష్యత్తు ఉద్యమాల కోసం ఒక కార్యాచరణ ఏర్పరచుకోవడానికి జనగామ జిల్లా మహాసభలు జరుపుకొని కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుంది కావున విద్యార్థులు మేధావులు ఈ యొక్క మహాసభలకు హాజరువై జయప్రదం చేయాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రఘునాథపల్లి మండల నాయకులు బాసకర్ల మనిత్ రాజ్. ప్రవీణ్. వరుణ్. జంపన్న. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ కు ఎంపికైన ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి వర్షిత్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 25** మండల కేంద్రం లోని ఫ్రోబెల్ పాఠశాల విద్యార్థి ఈ .వర్షిత్ నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు. పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతూ నవోదయ పోటీ పరీక్షలు హాజరై , వెలువడిన ఫలితాల్లో మామునూరు నవోదయ కు సీటు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన వర్షిత్ కు కరస్పాండెంట్ కృష్ణ గౌడ్, యాదగిరి గౌడ్, పబ్బశంకర్ గౌడ్, జగన్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

# బీసీలను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

**- మంద ప్రభాకర్ బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**

**మరిపెడ,మార్చి25(ప్రజాజ్యోతి) :** మరిపెడ మండల కేంద్రం లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ కార్యాలయము లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషిపంగు మహేందర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బసపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ విలేఖరులతో మాట్లాడుతూ " రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల గొంతు లను తడిగుడ్డతో కోస్తున్న మనువాద కాంగ్రెస్,భారతీయ జనతా పార్టీ లు అని ధ్వజం ఎత్తారు. 56 శాతం ఉన్న బిసి కూలాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం మేనిఫెస్టో లో ఉచిత వాగ్దానాలు ఇస్తూ సాక్షాత్తు పార్లమెంటు/అసెంబ్లీలలో మేము హామీలు ఇచ్చి గెలిచినం వాటిని అమలు చేయాలంటే కేంద్రం మీద రాష్ట్రం,రాష్ట్రం మీద కేంద్రం మాటలు దాటవేస్తూ తప్పించుకోవడం ప్యాషన్ అయిపోయింది అని దుయ్యబట్టారు. దీనిని గమనించక కాంగ్రెస్ పార్టీ,బిజెపి పార్టీల్లో ఇంకా అమాయక చక్రవర్తుల లాగా ఉంటున్న తమ పిల్లల భవిష్యత్తు ని బంగాళాఖాతంలో కలుపుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనార్టీ అగ్రకులాల పేదల తల్లిదండ్రుల కి సోయి లేకపోవడం తో గొర్రె కసాయి నీనమ్మిన మాదిరిగా బీసీ ప్రధానిప్రధానమంత్రి నని చెప్పి మూడు సార్ల ప్రధానమంత్రి అయ్యి రాజ్యాంగం ని తీసివేయాలి అని నిద్రాహారాలు లేకుండా పని చేస్తున్న నరేంద్ర మోడీ 1989 లాల్ కృష్ణ అద్వానీ,వాజ్ పాయ్ దీక్షలు చేసి మండల్ కమిషన్ కి వ్యతిరేకంగా కమండల్ ఉద్యమం చేసి విపి సింగ్ ప్రధానమంత్రి ప్రభుత్వం ని కూల్చివేసిన ద్రోహులు కాంగ్రెస్ పార్టీ,బిజెపి అనే సంగతి తెలిసిందే అని తెలియ చేసారు. ఇంకనైనా మారి బిసిల పార్టీ అయినా బహుజన్ సమాజ్ పార్టీని 3వ జాతీయ పార్టీ,బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బసపా ను 14 ఏప్రిల్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసారు..

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 13500 గ్రామ పంచాయతీ సర్పంచ్/ వార్డుమెంబర్ స్థానాలను కైవసం చేసుకుంటాం అని బహుజన కూలాల ఐక్యత చాటుతామన్నారు. బెహన్జీ కుమారిమాయావతి నీ



ప్రధానమంత్రి గా చేసి తిరిగి భారత రాజ్యాంగం ని పునరుద్ధరణ చేస్తాం మని,150 కోట్ల భారత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో దార్ల శివరాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఎల్ విజయ్ కాంత్, అభినాయక్ తేజవత్ జిల్లా ఇంఛార్జి లు,జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, గుగులోత్ నరేష్ నాయక్ మానుకోట అసెంబ్లీ ఇంచార్జ్,జినక సువార్త డోర్నకల్ అసెంబ్లీ మహిళా కన్వీనర్,డోర్నకల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బందెల కిరణ్ కుమార్,జినక క్రిష్ణమూర్తి మరిపెడ మండల అధ్యక్షులు, జీ.మనోజ్ కుమార్ డోర్నకల్ మండల అధ్యక్షులు,మరిపెడ మండల కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్ లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు ఇప్పించాలని

**-మంత్రుల కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి మార్చి25( ప్రజా జ్యోతి )**

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీ సమావేశాల అనంతరం హైదరాబాదులోని మంత్రుల క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కను మంగళవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మర్యాద పూర్వకముగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ సమస్యపై ప్రస్తావించారు. ఆ ప్రాంత ప్రజలు గణనీయంగా ప్రయాణించే బస్టాండ్ తగిన మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ అభివృద్ధికి నిధుల మంజూరు చేయాలని, ఈ ప్రాంత విద్యార్థులు పదవ తరగతి వరకు చదివి పై తరగతులు చదవడానికి జూనియర్, డిగ్రీ కాలేజీలు లేక దూర ప్రాంతాలకు వెళ్లక చదువులు మానేస్తున్నారని, తక్షణమే జూనియర్, డిగ్రీ కాలేజీలు మంజూరు ఇప్పించాలని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ప్రస్తావించారు. గ్రామీణ పరిధిలో అభివృద్ధి చేస్తున్న పనులలో రెండు లక్షల లోపు పనులకు క్యాసి పెట్టకూడదని మంత్రికి వినతి పత్రం అందజేశారు. వెంటనే మంత్రులు స్పందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యన్నారాయణ, దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి 25 (ప్రజాజ్యోతి) :** ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా ప్రజలు చలివేంద్రాలను వినియోగించుకొని దాహార్తిని తీర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయ మెయిన్ గేట్ వద్ద సెర్ప్ – గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జిల్లా సమాఖ్యచే చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రిబ్బన్ కత్తిరించి, ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేసవి తాపం నుంచి సేద తీరేందుకు వీలుగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మని పేర్కొన్నారు. ప్రజలంతా ఈ చలివేంద్రాన్ని వినియోగించుకొని తమ దప్పికను తీర్చుకోవాలని కోరారు. అనంతరం ప్రజలకు కలెక్టర్ మంచి నీటిని అందించారు. డీఆర్డీఏ వసంత, ఎల్డీఎం శ్రీధర్, సమాఖ్య మహిళలు,పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడి లో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి ,మార్చి 25, ప్రజా జ్యోతి**

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం, టీకే తండాలో (తే ట్టకుంట తండా)దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా తండావాసులు ఆహ్వానం మేరకు అమ్మవారికి తండా వాసులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్న మాజీ టీ. పి. సి. సి సెక్రెటరీ బిల్లా సుధీర్ రేడ్డి, తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్. మాజీ టీ. పి. సి. సి సెక్రెటరీ బిల్లా సుధీర్ రేడ్డి మాట్లాడుతూ గ్రామస్తులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,ఏ సమస్యలు ఉన్ననేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని,ఆలయ అభివృద్ధికి, గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. రాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్,మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయకులు బాలాజీ, నరసింహ రాజా పాల్గొన్నారు.

## సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**-అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్**





**వరంగల్ బ్యూరో, మార్చి 25 (ప్రజాజ్యోతి):** సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారు లతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ నగరం లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్స్ లో 16.7 ఎకరాల విస్తీర్ణంలో 80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జి ప్లస్ టు కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి స్థాయిలో పనుల పురోగతిని బ్లూ ప్రింట్ మాప్ ప్రకారం పరిశీలించారు. సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు ఆడిగి తెలుసుకోగా, భవన స్ట్రక్చర్, బ్రిక్స్ వర్క్, సివిల్ వర్క్స్ ఫ్లోరింగ్ దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయని, ఫినిషింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. పురోగతిని రోజువారీగా అందించాలని సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా చేపట్టి 2025 సెప్టెంబర్ చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, డిఈ శ్రీధర్,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ విశ్వ ప్రసాద్, ఏఈ శ్రీకాంత్, తసిల్దార్ ఇక్బాల్, ఏజెన్సీ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు. 35

## ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న ముగ్గురు మైనర్ విద్యార్థులకు కౌన్సిలింగ్



**-మైనర్లకు వాహనాలు ఇస్తే శిక్షార్హులు: సిఐ మహేందర్ రెడ్డి**

**కొడకండ్ల రూరల్ , మార్చి 25 (ప్రజాజ్యోతి):** మైనర్లు వాహనం నడపడం చట్టరీత్య నేరమని, వారికి వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులు గానీ సంబందించిన వ్యక్తులు శిక్ష అర్హులు అని సీఐ మహేందర్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం సీఐ పర్యటనలో భాగంగా కోడకండ్ల మండలానికి వస్తున్న క్రమంలో ఎదురుగుండా వస్తున్న ఒకే బైక్ పై ముగ్గురు మోడల్ స్కూల్ విద్యార్థులను పట్టుకున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడానికి పరిమిషన్ ఎవరిచ్చారని ఆ మైనర్ విద్యార్థులకు ఘాటుగా హెచ్చరించారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. నిబంధనల ప్రకారం 18 ఏళ్లు దాటిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా వాహనం నడిపేందుకు వీలులేద న్నారు. అలా నడిపితే తల్లిదండ్రు లదే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. పిల్లలపై పెద్దలు ,పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు ట్రాఫిక్ నిబంధనలు తెలియజేస్తూ నిరంతరం నిఘా ఉంచాలన్నారు .తగిన వయస్సు వచ్చేంతవరకూ వారికి డ్రైవింగ్ నేర్పించకూడద న్నారు. చాలామంది చిన్న తనంలోనే ఖరీదైన వాహనా లు ఇప్పిస్తుండటంతోనే అధిక శాతం ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. మైనర్లు వాహనాలను నడుపుతూ పట్టుబడితే ఆ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వాహనం యజమానికి, తల్లిదండ్రులకు జరిమానా విధించి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ చేయడం వలన విలువైన ప్రాణాలతో పాటు, ఎదుటివారి ప్రాణాలకు కూడా హాని కలుగుతుందని సీఐ మహేందర్ రెడ్డి అన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశం ఆర్థిక పురోగతి చెందుతుంది



**-అక్కంపేటలో సమావేశం నిర్వహించిన బిజెపి నాయకులు**

**ఆత్మకూరు, మార్చి 25 (ప్రజాజ్యోతి):** ఒకే దేశం ఒకే ఎన్నికతో దేశం ఆర్థిక పురోగతి చెందుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగల శ్రీకాంత్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఏర్పాటుచేసిన సమావేశంలో ముత్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. "ఒకే దేశం ఒకే ఎన్నిక" అనే కార్యక్రమం భారతదేశంలో ఒకే సారి ఎన్నికలు నిర్వహించుటకు ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో "ఒకే దేశం ఒకే ఎన్నిక"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఒకే దేశం ఓకే ఎన్నిక ద్వారా ఒకేసారి ఎన్నికలు జరిగితే దేశం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా డబ్బు ప్రలోభాలు లేకుండా ఎన్నికలు జరిగితే సమర్థవంతమైన నాయకులు ప్రజల ఓటు ద్వారా సమర్థవంతమైన నాయకులు గా గెలిచి, గెలిచిన తర్వాత 5 సంవత్సరాలు ప్రజాసంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పూర్తి స్థాయిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఆంక్షలు లేకుండా ఇబ్బందులు రాకుండా దేశం మొత్తం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని, ఆర్థిక మరియు పరిపాలన భారం తగ్గి ప్రభుత్వ అధికారులు సైతం పనుల మీద దృష్టి పెట్టడానికి సమయం ఉంటుందని, అదేవిధంగా ఈ ఎన్నికల వలన సుమారు 1,35,000 కోట్ల రుపాయల ధనం ఆదా అవుతుందని, ఇది ఒక చిన్న పాటి రాష్ట్ర బడ్జెట్ తో సమానమని అన్నారు. కావున దీని వలన అనేక ప్రయోజనాలు ఉంటాయి. కాబట్టి మనమందరం " ఒకే దేశం – ఒకే ఎన్నిక "లను స్వాగతించి మండల స్థాయి లో బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం చేసి పార్టీ లకు అతీతంగా యువకులు, మేధావులను భాగస్వామ్యం చేసి వారి సహకారంతో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. ఇది ఒక మంచి కార్యక్రమం అని కావున ప్రజలందరికి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, కో కన్వీనర్ రవ్వ శివప్రసాద్, బూత్ అధ్యక్షులు వేముల సురేష్, పొగుల యాదగిరి, పెండ్లి సుమన్ మాచర్ల స్వామి, రాచర్ల నరేష్, బోరిగం వీరన్న, వజ్ర రవి కుమార్, జక్కుల మహేందర్, వికాస్, ఆవుల సాంబయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 46

## న్యాయవాదులపై జరిగే దాడులు న్యాయవ్యవస్థపై జరిగే దాడులే

**-బార్ అసోసియేషన్ తొర్రూర్**



**తొర్రూరు, మార్చి 25 ( ప్రజా జ్యోతి )**

హైదరాబాద్ లో సోమవారం కేసు ఎందుకు వాదిస్తున్నావని ఒక దుండగుడు ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని హత్య చేయడం న్యాయవ్యవస్థకే తీవ్రమయిన అపాయమని ఇలాంటి సంఘటనల వల్ల సమాజం ఎటువైపు వెలుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని, ఈ పరిణామాలు సామాన్య ప్రజల్లో అభద్రతా భావం పెంచేవిదంగా, న్యాయ వ్యవస్థపై నమ్మకం సన్నగిల్లేలా ఉంటుందని అందుకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగే ఇటువంటి సంఘటనలే నిదర్శనమని బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం అన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం తొర్రూర్ బార సోషల్ ఆధ్వర్యంలో తొర్రూర్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు అమానవీయమని, భాద్యులైన ముద్దాయిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మా న్యాయవాదులు ఉపేక్షించేది లేదని, దేశంలో ఏ వర్గం నుండి ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యతతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వల్లపు మధుసూదన్, ముకుందారావు, పొడకంటి యాకంబరం, రఘురామ్ రెడ్డి, వల్లపు అయిలోని,బానోత్ లాలు, దరావత్ నగేష్, జెల్ల భాస్కర్, బాషిపంగు వెంకటేశ్వర్లు,యాకేందర్, నర్కుటి గోపాల్,గంపల ప్రవీణ్, జె. వెంకటేశ్వర్లు, సంకినేని సురేష్ తదితరులు పాల్గొని ప్లేకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.

# ఘనంగా యువ నేత దొంతి అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట మార్చి 25(ప్రజా జ్యోతి)**

.చెన్నారావుపేట మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత జన హృదయ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసనస భ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి తనయుడు అవియుక్త్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా బాణా సాంచ పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. యువ నేతకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. ఆయన పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ప్రారంభిం చారు.. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షుడు రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్ తప్పెట రమేష్ మాజీ ఎంపీటీసీలు ఆవుల రాములు రమాబాయి మైబు సింగ్ రాథోడ్ ఎస్సి సెల్ ఎస్టీ సెల్ బీసీ సెల్ కిసాన్ సెల్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ వీరన్న నాయక్ విజేందర్ సంపత్ రెడ్డి అమీరుద్దీన్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ మజ్జిక రాంబాబు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ ఈర్యా నాయక్ ప్రభాకర్ కనకమల్లు నర్సింహ వీరస్వామి నాయకులు బొంత శ్రీను కుందే కుమారస్వామి మెంతుల రమేష్ కరుణాకర్ బాణోత్ వీరన్న నాయక్ చెవ్వ వెంకన్న శ్రీనివాస్ రెడ్డి జెపాల్ రెడ్డి కందిక సునీల్ నారాయణ రెడ్డి కణ్ణమ్ సందీప్ లావుడ్యా వెంకన్న కుమారస్వామి మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కాయజ్ బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు యువజన కాంగ్రెస్ నాయకులు తప్పేట వెంకటేశ్వర్లు రెడ్డబోయిన చంద్రమౌళి మైదం రాకేష్ తేజవత్ శివ ఒంటరి అశోక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

## గిరిజనహక్కుల సాధనకై చలో మానుకోటను జయప్రదం చేయండి

**- 2వసారి ఏకగ్రీవంగా ఎల్.హెచ్.పి.ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలిగా ధరావత్ దేవి**



**తొర్రూరు, మార్చి 25 ( ప్రజా జ్యోతి )**

గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోట కార్యక్రమాన్ని గిరిజనలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చలో మానుకోట కార్యక్రమం కరపత్రాలను గిరిజనులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలని... లంబాడీల మాతృభాష అయిన గోర్ బోలిని గుర్తించి రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని.. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్రీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయం క్రిమిలేయర్ తో రిజర్వేషన్లను జీరో చేసే కుట్ర పై పోరాటం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణలో క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కులగనన చేపట్టి జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రాష్ట్రంలో 12% కేంద్రంలో 14% వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విషయంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేయాలని గిరిజనుల వేషధారణ కోసం హస్తకళ నైపుణ్యం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ఔత్సాహికులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములు కబ్జాకు గురి కాకుండా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రెండవసారి లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ధరావత్ దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధరావత్ దేవి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నా మీద నమ్మకంతో రెండవసారి జిల్లా అధ్యక్షురాలిగా నియమించిన మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన మహిళల హక్కుల పరిరక్షణకై సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గిరి నాయక్ పాలిశెట్టి శ్రీనివాసరావు గిరిజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి



**దేవరుప్పుల మార్చి 25, (ప్రజాజ్యోతి):**

దేవరుప్పుల మండలం కామారెడ్డిగుడెం గ్రామంలోని స్థానిక మస్జీద్ లో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి రంజాన్ పండుగ ఉపవాస దీక్షల సంధర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ ఇందులో మంగళవారం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. లౌకికవాద ప్రజస్వామ్య భారత దేశంగా పిలువబడే మన దేశంలో అన్ని రాష్ట్రల కంటే భిన్నంగా తెలంగాణ రాష్ట్రం స్వర్వమతాలకు నిలయంగా పుట్టిన ఇల్లుగా ఏర్పడింది అన్నారు. దానికి అనుగుణంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వం తరుపున ముస్లిం సోదరులకు రాంజన్ తో, పాటు ఇఫ్తార్ విందు లు అధికారికంగా ఏర్పాటు చేసి, షాది ముబారక్ తో పేదింటి ఆడబిడ్డకు అండగా నిలబడి వారినీ గౌరవ ప్రదంగా చూసుకున్నారు అని కొనియాడారు. మత గురువు ఇనయత్ రసూల్, మహమ్మద్ గనిమియ, జాకీర్, రసూల్, షబ్బీర్, రబ్బానీ, ఖాజా నసీరుద్దీన్, మౌలానా, యూసఫ్ పాషా, జహీర్, ఇస్మాయిల్, యాకూబ్ పాషా, అజిత్ పాషా, రాజ్ మహమ్మద్, రహీమ్ పాషా, హుసేన్ తదితరులున్నారు. 50

## క్రికెట్ కిట్టు పంపిణీ

**గార్ల,మార్చి 25(ప్రజా జ్యోతి)**

గార్ల మండలం మహబూబాబాద్ జిల్లా బయ్యారం లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్న మెంట్ కి వెళ్తున్న గార్ల క్రికెట్ టీం కి గార్ల మం డలంకు చెందిన వడ్లమూడి దుర్గా ప్రసాద్ యూత్ సభ్యులు క్రికెట్ కిట్టు ని అందజేశారు. జెర్సీ మీద దుర్గన్న యువ యువసై న్యం అనే లోగో తో ముద్రించిన జెర్సీలను గార్ల క్రికెట్ క్రీడాకారులకు అందజేసినారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ యాకూబ్ పాషా మాట్లాడు తూ క్రీడాకారులకు జెర్సీలను అందచేయ టం చాలా సంతో షంగా ఉంది అన్నారు గత రెండు సంవత్స రాలుగా గార్ల మండల క్రీడాకా రులు జర్సీలను ఆట వస్తువులను అందజేసు న్నట్లు తెలిపారు. తమ అభిమాన నాయకు లు గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ పేరు మీద యూత్ ను ఏర్పాటు చేసి అందులో ఒక సభ్యుడిగా ఈ కార్యక్ర మం చేయటం ఆనందకరం గతం లో లాగే వడ్లమూడి దుర్గా ప్రసాద్ యూత్ పేరు పై సేవ కార్యక్రమాలు క్రీడాకారుల కు సహకరి స్తూనే ఉంటాం అని అన్నార ఓ. గార్ల మండ ల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అంద నాల రాజీవ్ నాయుడు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కు దోహద పడతాయి ఆరోగ్యం గా ఉండడానికి ఉపయో గపడ తాయి అని అన్నారు. ఇల్ల ందు నియోజక వర్గ కాం గ్రెస్ నాయ కులు భూక్యా బాబులాల్ తో పాటు గార్ల మండ ల క్రీడాకారులు కొండా రవీందర్ ,శరత్, సాయి,రామా రావు, వజీద్,సాజిద్, గోవింద్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు తిరుపతిరెడ్డి చేయూత



**తొర్రూరు, మార్చి 25 ( ప్రజా జ్యోతి )**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడ్డ బాధితులకు మంగళవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కూలీలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న 15 కుటుంబాలు,చర్లపాలెం గ్రామంలో 3 కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పరామర్శించి 18 మంది బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి కోసం కూలి పనికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెంది, పలువురికి తీవ్రంగా గాయాలు కావడం బాధాకరమన్నారు. ఈ సంఘటన తనను ఎంతో బాధ వేసిందన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. సంఘటన బాధితులు త్వరగా కోలుకోవా లని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, ధర్మా రపు మహేందర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, పెద్ది ప్రవీణ్ గౌడ్, అబ్బాస్, చంటి పాల్గొన్నారు. 15

## బాల్య మిత్రుడికి చేయూత

**మరిపెడ,మార్చి25(ప్రజాజ్యోతి)**



మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన బత్తెం శ్రీను-చంద్రకళ దంపతుల కుమారుడు బత్తెం అజయ్ వయస్సు 22 ఇటీవల విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మంగళవారంజడ్పీఎస్ఎస్ ఎల్లంపేట స్కూల్లో చదువుకున్నటు వంటి ఎస్-ఎస్సి 1997-98 పూర్వ విద్యార్థులు నాగులు ఎ ,గురుమూర్తి కె యాకయ్య,కృష్ణ బి,మహేష్,వి. కిషన్, ఏ. సోమయ్య, రమేష్,భరత్,బి. శోభ,ఉప్పలయ్య జి, నరేష్ ఎ,హరి జి,మానస డి, భాగ్యలక్ష్మి, ఎ. గీతాంజలి,బి. రవీందర్,బి. భావ్ సింగ్,మమత,షహనాజ్,అశోక్, వీరభద్రం,అందరూ కలిసి ఆర్థిక సహాయం 10,000 రూపాయలు సహాయం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పార్లమెంట్ ముట్టడిలో పాలకుర్తి యూత్ కాంగ్రెస్ నేతలు



**తొర్రూరు, మార్చి 25 ( ప్రజా జ్యోతి )**

ఉద్యోగాలు ఇవ్వండి యువకు ల చేతులకు సంకెళ్లు కాదని డిమాండ్ చేస్తూ మంగళవారం ఢిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని బారికేడ్లను ఎక్కి నియనత బీజేపీ పాలనకు నిరసన తెలిపారు. జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొనాసి క్రాంతి కుమార్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ యాదవ్, మాదాసు హరీష్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, ప్రకాష్,పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- 15 లక్షలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన**

**- ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి**



**మరిపెడ, మార్చి 25 (ప్రజాజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో మంగళవారం సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన రోడ్డు పనులను సుమారు 15 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అని తెలిపారు. ఈ రోడ్డు పనులు నాణ్యతమైన రోడ్లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ అజయ్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కరోబార్ అలవాల యాదగిరి, పిఎసిఎస్ డైరెక్టర్ జినక ఏక స్వామి, మాజీ ఎంపీటీసీ బానోత్ బుజ్జి, గ్రామస్తులు దుస్స మార్ కొండయ్య, జినక వీరయ్య, జిన్నా బిక్షం, జిన్న లచ్చయ్య, అలవాల శ్రీనివాస్, షరీఫ్, బాలు నాయక్, బోడ రవి, సొమ్లు నాయక్, బోయిని వెంకన్న, శ్రీనివాసు, జినక పరశు రాములు, జినక ఉపేందర్, రాజా, తదితరులు ఉన్నారు.

## నవోదయ పాఠశాలకు ఎంపికైన గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థి

**భూపాలపల్లి బ్యూరో మార్చి 25 (ప్రజా జ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ కాన్సెప్ట్ స్కూల్ లో చదువుతున్న కొక్కు సనీత్ కుమార్ నవోదయ పాఠశాలకు 2025- 26 విద్య సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశానికి మంగళవారం రోజు ప్రకటి ంచిన ఫలితాల్లో కొక్కు సనిత్ కుమార్ అను విద్యార్థి ఎంపికయ్యడు ఆ విద్యార్థిని తల్లిదండ్రులు మరియు పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు.

## వర్ధన్నపేటలో వాహనాల తనిఖీ

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు**

**వర్ధన్నపేట ఎస్సై చందర్ - రాజు**



**వర్ధన్నపేట మార్చి 25 (ప్రజా జ్యోతి ):**
వర్ధన్నపేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం పోలీసులు పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్సై చందర్ మాట్లాడుతూ... వరంగల్ సిపి, జనగామ డిసిపి, వర్ధన్నపేట ఏసిపి ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై వెళ్తున్న పలు వాహనాలను తనిఖీ చేసినట్లుగా స్పష్టం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు వెళ్లడం మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓవర్ లోడుతో లారీలు వెళ్లడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు హైవేపై ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు పోలీసులు పాల్గొన్నారు...

## ఎల్ఆర్ఎస్ పై 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చ్ 25 (ప్రజాజ్యోతి) :**
జనగామ పురపాలిక పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. స్థానిక మూడో వార్డులో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తు దారుడి ప్లాట్ ను సందర్శించి, పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు



సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి ని సస్పెండ్ చేయాలి

**గణపసముద్రం సరస్సు మత్స్య సొసైటీ అధ్యక్షుడు మల్లవేని రాజు డిమాండ్**

**మత్స్యశాఖ అవినీతిపై ఎమ్మెల్యే గండ్ర అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల సొసైటీ హర్షం**

**గణపురం మార్చి, 25 (ప్రజాజ్యోతి):**



గణప సముద్రం సరస్సులో చేప పిల్లల విత్తనాలు వేయకుండానే వేసినట్లు దొంగ బిల్లులు సృష్టించి అవినీతి అక్రమాలకు పాల్పడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాశ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని గణప సముద్రం సరస్సు మత్స్య సొసైటీ అధ్యక్షులు మల్లేవేని రవి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. గణప సము ద్రం చెరువుకు ప్రభుత్వం తరపున 8 లక్షల 30 వేల చాప పిల్లలు మంజూరయ్యాని అన్నారు. ఈ క్రమం లో జిల్లా మత్స్యశాఖ అధికారి సంబంధిత కాంట్రా క్టర్ తో మిలాఖత్ అయి కేవలం లక్ష 30 వేల చేపలు మాత్రమే చెరువులో పోయడం జరిగిందని అన్నారు. మిగతా చేప పిల్లలు పోయకుండానే బిల్లులు సృష్టించి అవినీతికి పాల్పడ్డట్లు తెలిపారు. ఈ విషయంగా జిల్లా అధికారి అవినాష్ ను చెరువులోకి చేప పిల్లలను పోయాలని పలుమార్లు జిల్లా మత్స్యశాఖ అధికారిని అడిగిన స్పందించకుండా తెల్ల కాగితాలపై సంతకాలు చేపిస్తూ పాలకవర్గాన్నే బెదిరింపులకు గురి చేశాడన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. దృష్టికి ఆధారాలతో తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చేప పిల్లల పంపిణీ పై వివరాలను ఇవ్వాలని అడిగిన ఇవ్వకుండా దాటవేయడం జరిగిందన్నారు. దీంతో తాము హైదరాబాద్ లోని మత్స్యశాఖ కార్యాలయం నుండి అవినీతి అక్రమాలు జరిగిన వివరాలన్నింటిని ఆధారాలతో సేకరించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. మత్స్య శాఖ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన జిల్లా అధికారి అవినాష్ ను వెంటనే సస్పెండ్ చేసి, అక్రమాలకు పాల్పడిన చేప పిల్లలకు డబ్బులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయణరావు. కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే సత్యనారాయణ రావుకు గణప సముద్రం సరస్సు మచ్చ సొసైటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలభద్రయ్య. మల్లవేని సారంగం. కోల నర్సయ్య. మల్లవేని రవి. తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన జిల్లా వైద్యాధికారి మానవతా సహాయం

**మరణించిన ఆశా కార్యకర్త కుటుంబానికి సహాయం**



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, మార్చి 25 (ప్రజాజ్యోతి) :**
రఘునాథపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి నిడిగొండ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న మహేశ్వరి ఇటీవల గుండె పోటుతో ఆకస్మిక మరణం చెందగా వారి కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆర్ధిక సహాయంతో ఆదుకోవడం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రఘునాథపల్లి కేంద్ర సిబ్బంది, ఆశాలు స్పందించి 61,000/- రూపాయలు, జిల్లాలో పనిచేయుచున్న ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, డాక్టర్స్, ఆశా కార్యకర్తలు స్పందించి సుమారు 47,200/- రూపాయలు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం తరపున 25,000/- రూపాయలు మొత్తము 1,33,200/- రూపాయలు కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ సమక్షములో మహేశ్వరి భర్త యాదగిరి కి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్, అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ అడిషనల్ కలెక్టర్ ల చేతుల మీదుగా డా. కె. మల్లిఖార్జున్ రావు, జిలా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అందజేయడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా బిడ్డకు అవుట్ సోర్సింగ్ లేదా ఆశా కార్యకర్తగా నియమించుటకు ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తానని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది. మానవతా దృక్పథం తో స్పందించిన జిల్లా సిబ్బందికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అభినందనలు తెలియజేశారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక వర్క్ షాప్ ను విజయవంతం చేయాలి

**- బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**గణపురం మార్చి, 25 (ప్రజాజ్యోతి):**
నేడు బుధవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై నిర్వహించనున్న వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిదర్ రెడ్డి హాజరు కానున్నట్లు నవీన్ రావు తెలిపారు. బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దామెర పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్



**దామెర, మార్చి 25 (ప్రజాజ్యోతి):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హనుమకొండ జిల్లా దామెర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, పోలీస్ కమిషనర్ పరిశీలించడం, స్టేషన్ నందు విధులు సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా ఎలాంటి నేరాలకు సంబంధించి కేసులు నమోదవుతాయని, ఎలాంటి గోడవలు అధికంగా జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు ఉన్నారు, వారిని ఎలా వారిని తనిఖీ చేసారు, అలాగే స్టేషన్ అధికారి రోజు వారి వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నెలకోసారి తప్పనిసరిగా స్టేషన్ అధికారి తప్పని సరిగా రౌడీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై చుట్టు ప్రక్కల వారిని ద్వారా అరా తీయాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏఎస్పీ ప్రస్తుతం దామెర స్టేషన్ ఎస్. హెచ్. ఓ ఏ.ఏస్పీ మనన్‌భట్, పరకాల ఏసిపి సతీష్‌బాబు ఉన్నారు.

# ఎల్కతుర్తి విశాల సహకార సంఘం 70వ మహాజన సభ..

## మా పాలకవర్గంతో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుంది.. సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్..



**ఎల్కతుర్తి మార్చి 25 (ప్రజా జ్యోతి)** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ది ఎల్కతుర్తి విశాల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున మహాజనసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభ కి పాలకవర్గ సభ్యులు సంఘ డైరెక్టర్లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు సభను ఉద్దేశించి సంఘం సీఈవో తిరుపతి మాట్లాడుతూ. విశాల సహకార సంఘం యొక్క అభివృద్ధి లావాదేవీలు వివరాలు రైతులకు వివరించడం జరిగింది అనంతరం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ. విశాల సహకార సంఘం యొక్క పాలకవర్గం డైరెక్టర్ల రైతుల వల్ల ఇప్పటివరకు అభివృద్ధి దిశగా సాగుతూ వస్తుందని తెలియజేశారు అంతకు ముందు ఉన్న పాలకవర్గం సంఘాన్ని రెండు కోట్ల వరకు నష్టపరచడం జరిగిందని దాని రికవరీ దిశగా కోర్టులో విచారణ చేపడుతున్నామని అన్నీ కూడా సంఘానికి అనుకూలంగా తీర్పు వచ్చాయని త్వరలోనే రెండు కోట్ల రూపాయలు రికవరీ జరుగుతుందని చెప్పారు మా పాలకవర్గం వచ్చినప్పటి నుంచి సీ గ్రేడ్ లో ఉన్న ఎల్కతుర్తి విశాల సహకార సంఘాన్ని ఏ గ్రేడ్ కి తీసుకురావడం జరిగిందని అన్నారు ఇదంతా పాలకవర్గం రైతుల సహకారంతోనే జరిగిందని తెలిపారు సంఘం అభివృద్ధికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తెలియజేశారు విశాల సహకార సంఘం సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, డైరెక్టర్లు, లోకిని సూరయ్య, బచ్చు వెంకట్రావు, కాగితాల శ్రీనివాస్, పోతరబోయిన ఐలయ్య, ముప్పు మహేందర్, ఎడవెల్లి సంధ్య, మేకల సమ్మక్క, మంతుర్తి సమ్మయ్య, బరిదుల రాజిరెడ్డి, నాగిళ్ల కృష్ణమూర్తి శర్మ, మండ పోచయ్య, విశాల సహకార సంఘం రైతులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్




**శాయంపేట మార్చి 25 ప్రజా జ్యోతి :** పేకాట స్థావరాలపై దాడులు చేసి ఆరుగురుని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై పరమేష్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మైలారం గ్రామంలో ఎస్సై తన తోటి సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా చల్లా అమరేందర్ ఇంటి ముందు కొందరు వ్యక్తులు పేకాట మూడుముక్కలాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా వెంటనే అక్కడికి వెళ్ళి తీన్ పత్తా ఆడుతున్న చల్లా అమరేందర్ నర్ర కుమారస్వామి, కన్నా చానిక్య, జుపాక మహేందర్, దుదిపాల రామ్ రెడ్డి,జక్కుల కృష్ణ మూర్తి ని పట్టుకుని వారి వద్ద నుండి 17,520 రూపాయలు 6 సెల్ ఫోన్ లను మరియు పేక ముక్కలని స్వాధీన పర్చుకొని, పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశామని తెలిపారు. కుమారస్వామి, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, ఖలీల్, ప్రసాద్, రాజు పాల్గొన్నారు. 48

# కాట్రపెల్లిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

## -మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి, మార్చి 22, ప్రజా జ్యోతి** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో మజీద్ ఏ మున్నిసా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దావత్ -ఏ- ఇస్తార్ విందులో పాల్గొని, ముస్లిం సోదరులంద%శీ%రితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కాట్రపల్లి మజీద్ సదర్ సాహెబ్ యాకూబ్ మరియు హాఫీ సాహెబ్ తాకిబ్ కు నూతన వస్త్రాలు బహుకరించి, అభినందనలు తెలిపారు. ఈ వేడుకలో నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసం అని, 30 రోజులపాటు ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు,మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు, ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలోమాజీ టీ. పి. సి. సి సెక్రెటరీ బిల్లా సుధీర్ రేడ్డితొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ టీ. ఎం కృష్ణమాచార్యులు పాలకుర్తి సోమనాధ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్, మాజీ మండల యువజన కాం గ్రెస్ ఓఇఅధ్యక్షులు ఎండి మహమూద్,జైపాల్ రేడ్డి,ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఐ రెడ్డి ఎల్లారెడ్డి, ఎండి రియాజ్, ఎండి గౌస్, ఎండి ఫెరోజ్, హైమద్ పాల్గొన్నారు

# కటాక్షపూర్ లో పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించిన సిపి



**ఆత్మకూరు, మార్చి 25 (ప్రజాజ్యోతి):** అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్ష పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డిసిపి అంకిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనీఖీ చేస్తారు. అలాగే అనుమతులు ఉన్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనీఖీలు నిర్వహిస్తారని చెక్‌పోస్ట్ సిబ్బంది పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్‌పోస్టు సిబ్బంది తనీఖీ తీరును సిపి ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అనంతరం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్



**శాయంపేట మార్చి 25 ప్రజా జ్యోతి :** అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు. తెలిపిన వివరాల ప్రకా రం శాయంపేట గ్రామంలో మంగళవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సెంటర్ వద్దకి రాగా మందారిపేట వైపు నుండి ఇసుక లోడు తో అంబేద్కర్ సెంటర్ వద్ద కు రాగా ట్రాక్టర్ను ఆపి డ్రైవర్ ఇచ్చంతుల సునీల్ ను ఇసుక కి సంబంధించిన ప్రభుత్వ అనుమతి పత్రాలు అడుగగా కాకర్లపల్లి గ్రామం రేగొండ మండలం నుండి ఇసుకను శాయంపేట మండలానికి తీసుకొస్తున్నానని ఇసుకకు సంబంధించి ఎలాంటి అను మతి పత్రాలు లేవని డ్రైవర్ చెప్పడంతో ట్రాక్టర్ 25 బి 1539 నెంబర్ గల ట్రాక్టర్ ని సీజ్ చేసి డ్రైవర్ సునీల్ పై కేసు నమోదు చేశామని తెలిపారు. ఇసుకకు సంబంధించి పర్మిషన్ పత్రాలు లేకపోతే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరిం చా రు. వారి వెంట ఏఎస్ఐ కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ సతీష్ లు ఉన్నారు.

# రఘునాథపల్లి అంగడి వేలంపాట దక్కించుకున్న దూదిమెట్ల వెంకన్న



**రఘునాథపల్లి, మార్చి 25 ( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడి కొరకు మంగళవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప ఆధ్వర్యంలో బహిరంగ అంగడి వేలం నిర్వహించగా వేలం పాటలో 20 మంది పాల్గొనగా, నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి చెందిన దూదిమెట్ల వెంకటేశ్వర్లు 52లక్షల,93వేలకు అంగడి వేలాన్ని దక్కించుకున్నారు. గత సంవత్సరం నిర్వహించిన బహిరంగ అంగడి వేలాన్ని నల్లగొండ జిల్లా నార్కెట్ పల్లికి చెందిన తెలుసూరి నరసింహ 21లక్ష,14 వేల రూపాయలకు అంగడి వేలాన్ని దక్కించుకోని 8 నెలల పాటు అయన అంగడిని కొనసాగించడం జరిగింది. కొత్తగా అంగడి వేలాన్ని దక్కించుకున్న దూదిమెట్ల వెంకటేశ్వర్లు ఏప్రిల్ 1వ తేది 2025 నుండి మొదలై, 2026 మార్చి 31వరకు అంగడిని కొనసాగించనున్నట్టు అధికారులు తెలిపారు. ఇందులో రఘునాథ పల్లి గ్రామ ప్రత్యేక అధికారి కాకి శ్రీనివాస్ రెడ్డి,మండల పంచాయ తీ అధికారి వెంకటేశ్వర్లు,గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, పంచాయతీ సిబ్బంది అజ్మత్,రవి పాల్గొన్నారు.

## కూలీలపైకి దూసుకు వెళ్లిన లారీ

**- ఇద్దరు కూలీలు మృతి**





**టేకుమట్ల మార్చి 25 ప్రజాజ్యోతి న్యూస్**

వరిపొలంలోపనిచేస్తున్నమహిళాకూలీలపైకి లారీ దూసుకువెళ్లి బోల్తాపడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లమండలంలోని రామకృష్ణపూర్(టి)కి చెందిన మోకిడి పూలమ్మ(51)మోకిడి సంధ్య(30) మరికొంత మంది కూలీలలో కలిసి వరిపొలంలోకలుతులు తీసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో చిట్యాల మండలం శాంతినగర్ సమీపంలోని పత్తి మిల్లు నుంచి పత్తి గింజల లోడ్ తో టేకుమట్ల వైపు వస్తున్న లారీ రామకృష్ణపూర్(టి) గ్రామ సమీపంలో మూలమలుపు వద్ద ఉన్న వరిపొలంలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. వరిపొలంలోకి దిగిన పూలమ్మ, సంధ్యపై లోడ్ లారీ పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ మృతదేహాలను వెలికి తీసి చిట్యాల సీహెచ్సీకి తరలించారు.



## యువకుల చేతులకు సంకెళ్లు కాదు ఉద్యోగాలు ఇవ్వాలని ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి



**పాలకుర్తి మార్చి25( ప్రజా జ్యోతి ):**

నిరుద్యోగ యువకుల చేతులకు సంకెళ్లు కాదు ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బారికెట్లను ఎక్కి బిజెపి పాలనకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొనాసి క్రాంతి కుమార్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, కమలాకర్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, ప్రకాష్, పాల్గొన్నారు. 36

## మరోసారి సత్తా చాటినశాంతినికేతన్ పబ్లిక్ స్కూల్

**టేకుమట్ల మార్చి 25 ప్రజాజ్యోతి న్యూస్**



టేకుమట్లమండలంలోని రామకృష్ణపూర్(టీ) గ్రామంలోనిశాంతినీకేతన్ పబ్లిక్ స్కూల్లో ని విద్యార్థి ని భూపెల్లి సహస్ర నవోదయ పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించినారు. పరీక్ష ఏదైనా విజయం సాధించడమే శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ లక్ష్యం అని మరోసారి ప్రభంజనం సృష్టించారు. మేము సాధిస్తున్న విజయాలకు మా వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపిన శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ మియాపురం హరీష్ కుమార్. 27

# సరస్వతీపుత్రుడికి లక్ష్మీ కటాక్షం

**- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రు నాయక్ చేతుల మీదుగా లాప్టాప్ బహుకరణ**




**మరిపెడ, మార్చి25(ప్రజాజ్యోతి)**

సరస్వతీ పుత్రుడికి ప్రభుత్వ విప్పు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటో రామచంద్రనాయక్ చేతుల మీదుగా రూ 80,000వేల విలువ గల లాప్టాప్ అందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తానాంచర్ల రెవిన్యూ పరిధిలోని తోప్ల తండా కు చెందిన తేజవత్ నెహ్రూ నాయక్ రెండో కుమారుడైన శ్రీధర్ కుమార్ బీహార్ రాష్ట్రంలోనే పాట్నా జిల్లా కేంద్రంలో ఎన్ఐటి రెండో సంవత్సరం చదువుతున్నాడు. శ్రీధర్ కుమార్ కు గిరిజన సంక్షేమ శాఖ తరపున మంగళవారం హైదరాబాదు లోనే రామచంద్రనాయక్, ఐటీడీఏ జెడి కొండలరావు లాప్టాప్ ను అందించారు. శ్రీధర్ కుమార్ ఒకటి నుంచి 10వ తరగతి వరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని మామునూరులో ని ఏకశిలా పాఠశాలలో చదువుకొని టెన్ బై టెన్ గ్రేడింగ్ పాయింట్లు అంతేకాకుండా హనుమకొండలోనే ఏకశిలా కళాశాలలో ఇంటర్ సద్వి 1000 మార్కులకు 986 మార్కులు జై మెయిన్స్ లో ఉత్తమ ర్యాంకు సాధించి బీహార్ లోనే పాట్నాలో ఎన్ఐటిలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గిరిజన పుత్రుడైన శ్రీధర్ కుమారు ఉన్నతంగా చదివి గిరిజనులకు మేలు చేయాలని ఆకాంక్షించారు.

# ఐనవోలు దేవాలయ అర్చక సిబ్బందిపై దాడులు

**- మా మనోభావాలకు భంగం కలిగిందంటూ రోడ్డుపై రాస్తారోకో**

**ఐనవోలు మార్చి 25 (ప్రజా జ్యోతి ):**




హనుమకొండ జిల్లా అయినవోలు మండలం అయినవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు అర్చక, సిబ్బందిపై భక్తులపై నానా బూతులు తిడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ అర్చక, సిబ్బంది విధులకు ఆటంకాలు కలిగిస్తూ, దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తిస్తు దాడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కొబ్బరి ముక్కలు సేకరించుకొనీ టెండర్ దారు గుండె లావణ్య భర్త యాదగిరి, గ్రామం మండలం అయినవోలు వారి పై పోలీసులు తగు చర్యలు తీసుకొనుటకు దేవాలయ అర్చకులు, సిబ్బంది, పిర్యాదు దారులు దేవాలయ ముందు రాస్త రోకో చేశారు. దేవాలయము నందు భక్తులపై దాడులు చేస్తున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆమెను రిమాండ్ చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగినది. దేవాలయ ఆవరణలో దుకాణదారులపై నాన బూతు లు తిడుతూ గొడవలు పడుతున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగినది. దేవాలయ ఆవరణంలోని కొబ్బరి ముక్కలు సేకరించుకుని హక్కు లైసెన్స్ వెంటనే రద్దు పరచుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో దేవాలయ ఆర్చక సిబ్బంది పాల్గొన్నారు... 14

## హసన్ పర్తిలో జాతీయ రహదారి పై ఇంకా ఎంత మంది బలి కావాలి...?

**- యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన**



**హసన్ పర్తి, మార్చి -25(ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి లో జాతీయ రహదారి వెడల్పు చేయాలని, రోడ్డు ప్రమాదాల లో మా ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టించుకోదా అని నిరసిస్తూ హసన్ పర్తి గ్రామంలోని జాతీయ రహదారిపై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం హసన్ పర్తి జాతీయ రహదారిపై ప్రాణాలు పోతే పట్టించుకోరా ప్రశ్నిస్తూ ఫ్లెక్సీ తో గ్రామానికి చెందిన యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరి కుమార్ మాట్లాడుతూ... గత కొంతకాలంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల వల్ల అనేకమంది జనాలు మృత్యువాత పడ్డారని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోతున్న స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక సార్లు రోడ్డు వెడల్పు విషయమై అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చినా పట్టింపు కరువైందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అయ్యి 10 సంవత్సరాలు దాటినా ఎర్రగట్టు గుట్ట నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు వేసి డివైడరు ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు, ఎన్ హెచ్ అధికారులు, ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారి వెడల్పు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో... దాడి రాజు యాదవ్, దికొండ బిక్షపతి, ఎష్టి సుధాకర్, నలిగేటి సాంబయ్య, నల్ల కిరణ్, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ సుమంత్, వేల్పుల సాయి, పెద్దమ్మ క్రాంతి, శ్రీకాంత్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ డ్రైవర్లు సమయపాలన పాటించాలి

**- నిర్దేశిత సమయంలోనే లారీలు రోడ్ ఎక్కాలి**

**- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**భూపాలపల్లి బ్యూరో మార్చి 25 (ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరియు ట్రాఫిక్ జామ్ సమస్య ఉత్పన్నం కాకుండా ఇసుక లారీ డ్రైవర్లు పక్కాగా సమయపాలన పాటించాలని నిర్దేశిత సమయంలోనే ఇసుక లారీలు రోడెక్కాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు, మరియు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఇసుక లారీలకు జాతీయ రహదారిపై అనుమతి లేదని, హెూల్డింగ్ పాయింట్స్ లో చెక్పోస్టుల్లో ఇసుక లారీలు నిలిపి ఉంచి, సమయపాలన ప్రకారం నడుచుకోవాలని పేర్కొన్నారు. రోడ్డుపై వాహనాలు ఆపి ఉండడం మూలంగా ప్రమాదాలు జరుగుతుండడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని, రోడ్డుపై ఇసుక లారీలు పార్కింగ్ చేయకుండా 24 గంటలు పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేశామని ఎస్పీ పేర్కొన్నారు.

# సగుసలాడుకుంటు ఏజెన్సీలో మొరం.. అక్రమార్కులకు వరం!

## పనిచేయని అధికారులు అభివృద్ధి కమిటీ అధికారులైన వైనం





**నర్సంపేట/మార్చి25/ ప్రజాజ్యోతి**

ఏజెన్సీ ప్రాంతంలో మొరం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అనుమతులు లేకుండా మొరం, మట్టి తవ్వకాలతో రూ.లక్షల్లో వెనకేసుకుంటున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఇళ్లు, ఇతర నిర్మాణాలు పెరగడంతో.. ఈ దందా ఎక్కువైంది. పట్టా, అసైన్డ్, ప్రభుత్వ, ఆటవీ భూముల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా నర్సంపేట పరిధి గ్రామమైన రాజపేట ఏజెన్సీలోని ఈ వ్యాపారం మూడు ట్రాక్టర్లు.. ఆరు టిప్పర్లు అన్న చందంగా తయారైంది. మొరం అక్రమ దందా యథేచ్ఛగా సాగుతోంది. గుట్టలు గుల్లబారుతున్నాయి. పచ్చదనం నేలకొరుగుతోంది. కొన్ని చోట్ల అసలు అనుమతే లేకుండా తవ్వకుపోతున్నారు.. మరికొన్నిచోట్ల అనుమతి తీసుకున్నా పరిమితికి మించి, హద్దులు దాటి కొండలను కరిగిస్తున్నారు. రూ. లక్షల విలువైన మట్టిని యథేచ్ఛగా తరలించుకుపోతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాదు. ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ అక్రమ తవ్వకాలు జరుగుతున్నా... మైనింగ్, రెవెన్యూ అధికారులు చూస్తూ ఉండిపోవడం అనుమానాలకు తావిస్తోంది. అనుమతులు లేకుండా జరిపే తవ్వకాలతో పర్యావరణానికి హాని కలగడంతో పాటు ప్రభుత్వం రూ. లక్షల్లో ఆదాయం కోల్పోతోంది. అక్రమ మార్గంలో ఇష్టమొచ్చిన చోట తవ్వకాలు చేస్తూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, స్థలాలు, వాగులు, చెరువులు, కుంటలు ఇలా దేన్నీ వదలట్లేదు. పగలు, రాత్రి తేడా లేకుండా భారీ వాహనాల్లో మొరం తరలిస్తుండటంతో రహదారులు దెబ్బతిని వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**అభివృద్ధి కమిటీ అధికారులైన వైనం..**

ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే రాత్రివేళ గత కొన్ని రోజులుగా అక్రమంగా మొరం దందాలు నడుపుతున్నారు. రాజపేట అభివృద్ధి కమిటీ క్వారీ కాడికి వెళ్లి క్వారీ ఉన్న జెసిబి, ట్రాక్టర్లు, ఉన్నాయని అధికారులకు ఫోన్ చేయగా ఎవరు పట్టించుకోకపోవడంతో తప్పని పరిస్థితుల్లో రాజపేట గ్రామ అభివృద్ధి కమిటీ,గ్రామస్థులు అక్రమ మొరం రవాణా చేస్తున్న జేసీబి టిప్పర్లను ఆపేసి గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద పెట్టించారు. ఏమాత్రం కూడా చలనం లేకుండా అధికార యంత్రాంగం నిద్రమత్తులో ఉందని పలువురు గ్నారు. ఎన్ని సంఘటనలు జరిగిన ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిన అక్రమ, మొరం వ్యాపారస్తులకు ఏ మాత్రం జంకు, భయం లేకుండా అక్రమ దందా దర్జాగా నిర్వహిసున్నారు. వ్యాపారస్తులకు బడా నేతల అండదండలు ఉండడంతో మండల స్థాయి అధికారులను కూడా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నువ్వు ఏమైనా చేసుకో మా వెనకాల చాలామంది ఉన్నారు, అంటూ ధీమాని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా అక్రమ మొరం,దందా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మొక్కజొన్న పంటను తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు



**శాయంపేట మార్చి 25 ప్రజా జ్యోతి :**

మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో కౌలు రైతు వేసిన మొక్కజొన్న పంటను గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారు. ఆరుకాలం కష్టించి పంటను పండించిన పంటను ఎవరో తెలియని వ్యక్తులు తగలబెట్టడం వల్ల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు గడ్డి రాజు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట తగలబడడం చూసి బోరున విలపించాడు. భూమి ఎకరం 20 గుంటలు ఉంటుందని తెలిపారు. సుమా రు లక్ష ఇరవై వేల రూపాయల పంట నష్టం జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు చేసిన నష్టానికి నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు. ఆకుతోట సమ్మిరెడ్డి తగలబడిన పంటను పరిశీలించారు.

# ఉద్యోగాలు ఇవ్వండి - యువకుల చేతులకు సంకెళ్లు కాదు

### - పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం



**వర్ధన్నపేట మార్చి 25 (ప్రజా జ్యోతి ):**

ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు. అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు పిలుపుమేరకు సోమవారం జరిగిన పార్లమెంట్ ముట్టడికి వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు ఆధ్వర్యంలో ఢిల్లీ లో జరిగిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ఈ సందర్భంగా బిర్రు రాజు మాట్లాడుతూ...**

గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు యువకులు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి అశ్విన్ రాథోడ్, వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కె ఆర్ దిలీప్ రాజు, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, బర్ల సతీష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ప్రజాజ్యోతి ఎఫెక్ట్.

### -స్పందించిన పంచాయితీ అధికారులు.

### -చికెన్ మటన్ దుకాణదారులకు కౌన్సిలింగ్.



**మంగపేట మార్చి 25 ప్రజాజ్యోతి**

రోడ్డు వెంబడి కోళ్ళ వ్యర్థాలు అంటూ గత రెండు రోజుల క్రితం ప్రజాజ్యోతి దీన పత్రికలో వచ్చిన కథనానికి పంచాయితీ అధికారులు స్పందించారు. మంగళవారం మండల కేంద్రంలోని చికెన్, మటన్ దుకాణా దారులతో మంగపేట గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోళ్ళ వ్యర్థాలను డంపింగ్ యార్డు నందు వేయాలని సూచించారు.ఎక్కడపడితే అక్కడ, రోడ్ల ప్రక్కన కోళ్ళ వ్యర్థాలను వేయవద్దని తెలిపారు, లేనియెడల మొదటి దఫా 500/- జరిమానా విధిస్తామని మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయితీ సెక్రటరీ బోట సురేష్ దుకాణాదారులకు తెలిపారు.కాగా రోడ్ల ప్రక్కన కోళ్ళ వ్యర్థాలను వేయడంతో రోడ్డు పై నుండి వెళ్లాలంటే దుర్వాసన భరించలేకపోతున్నా నమని ప్రజల అవస్తను అధికారులకు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చేసిన ప్రజాజ్యోతి దిన పత్రికకుఅభినందనలు తెలిపారు.

# పేద ప్రజల కష్టాలు, సుఖాల్లో పాలుపంచుకుంటా

### ఎస్.అర్.అర్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 25 ,ప్రజా జ్యోతి**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారంబాధిత కుటుంబాలకు అండగా ఉంటున్న ఎస్ . ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్య ంలో అనివార్య కారణాలతో మరణించిన పలువురి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా రాయపర్తి తిరుమలయ్య పెల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శలు చేసి ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు. ఈ సందర్భంగారాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలోబి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బొమ్మెర ప్రమీల ఇటీవల అనారోగ్యం తో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్.అర్.అర్. ఫౌండేషన్.రాయపర్తి మండల కేంద్రంలో మహబూబ్నగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉండాడ సురేష్ భార్య అనారోగ్యంతో చికిత్స పొందగా ఆమెను ఇంటి వద్ద పరామర్శించి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే మండల కేంద్రంలోని కసర బోయిన కొమురయ్య తదితరులను పరామర్శించే ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలోఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.అర్.అర్. ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగారెడ్డి, రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ గజావెల్ పాల్గొన్నారు..

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

### -ఐకేపీ జిల్లా నాయకులు దూలిపాల గణేష్ బాబు

**మంగపేట మార్చి 25 ప్రజాజ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఐకేపీ జిల్లా నాయకులు దూలిపాల గణేష్ బాబు అన్నారు. హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద వివోఏఎస్ సిఐటియూ అధ్వర్యంలో తలపెట్టిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం సమంజసం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాకు విశ్వాసం ఉందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఐకేపీ ఉద్యోగులకు గౌరవ వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వి.వసంత, దూళిపాలగణేష్ బాబు .ఎమ్.రమేష్.డి. ఎల్లయ్య, కల్పన, రాధ, జయలక్ష్మి పాల్గొన్నారు.

